

పీఏసీఎస్ పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు

కాటారం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గారెపల్లి(కే) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) పాలకవర్గం పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించారు. ఈ మేరకు గురువారం వ్యవసాయ, సహకారశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ద్వారా ప్రభుత్వం పీఏసీఎస్‌లు, డీసీసీబీ, టీజీక్యాబ్‌ల పదవీకాలాన్ని పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పీఏసీఎస్ పాలకవర్గ పదవీకాలం ముగిసిన నాటి నుంచి 6నెలల పొడగింపు లేదా ప్రభుత్వం తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఉంటుందని ఆదేశాలిచ్చారు. దీంతో చైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్ దబ్బెట స్వామితో పాటు పలువురు డైరెక్టర్లతో కూడిన పాలకవర్గం మరో ఆరు నెలలు కొనసాగనుంది.



భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో సిద్ధమైన వేదిక

సర్వం సిద్ధం

భూపాలపల్లి అంబేద్కర్ స్టేడయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ


- భూపాలపల్లిలో స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు పూర్తి
- జాతీయ జెండాను ఆవిష్కరించనున్న బెల్లయ్య నాయక్
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల ప్రదానం

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య వేడుకలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముస్తాబైంది. జెండా పండుగ చేసేందుకు ఊరూవాడా సిద్ధమైంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రధాన వేడుకలు జరగనున్నాయి. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్య నాయక్ హాజరు కానున్నారు. జాతీయ జెండాను ఆయన ఆవిష్క రించనున్నారు. జిల్లా అభివృద్ధిపై ఆయన ఈ సందర్భంగా ప్రసంగిస్తారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రధాన వేడుక జరిగే అంబేద్కర్ స్టేడియంతోపాటు సమీకృత కలెక్టరేట్, ఎస్పీ, ఆర్డీవో కార్యాలయాలు, జిల్లాలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలను ముస్తాబు చేశారు. ప్రధాన వేదికైన అంబేద్కర్ స్టేడియంలో వీక్షకులకు షామీయానాలు, కుర్చీలను సిద్ధం చేశారు. దీంతోపాటు స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధిపై శకటాలను ప్రదర్శించనున్నా రు. విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక కళకారులు ఈ సందర్భంగా తమ ప్రదర్శ నలతో అలరించనున్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా పోలీస్‌శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

కార్యక్రమాల షెడ్యూల్ ఇదే..

- ఉదయం 9.28 గంటలకు అంబేద్కర్ స్టేడియానికి బెల్లయ్య నాయక్ చేరుకుంటారు
- 9.30గంటలకు అంబేద్కర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు
- 9.35 గంటలకు పోలీసుల గౌరవవందన స్వీకరిస్తారు.
- 9.45 గంటలకు జిల్లా అభివృద్ధిపై ప్రసంగిస్తారు.
- 9.55 గంటలకు పోలీసుల ముగింపు మార్చ్ పరేడ్.
- 10.20 గంటలకు స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం.
- 10.45 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు.
- 11.15 గంటలకు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల ప్రదానం.
- 11.25 గంటలకు వివిధ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.
- 11.40 గంటలకు స్టాళ్ల సందర్శన, అనంతరం వేడుకలు ముగింపు



స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబవుతున్న జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం

ముస్తాబైన ములుగు

ములుగులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ

- స్వాంతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో ప్రధాన కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి సీతక్క

ములుగు రూరల్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా సిద్ధమైంది. ప్రధాన కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో జరనుండగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు వెయ్యి మంది కూర్చొనేలా టెంట్లు, కూర్చీలు వేస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, వికలాంగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీటన్నింటినీ అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ గురువారం సాయంత్రం పరిశీలించారు.

ముఖ్య అతిథిగా సీతక్క

ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో శుక్రవారం నిర్వహించనున్న స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరు కానున్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా అభివృద్ధిపై ఆమె ప్రసంగిస్తారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా సన్మానిస్తారు.

నేటి కార్యక్రమాలు ఇలా..

- ఉదయం 8:55 గంటలకు మంత్రి సీతక్క గ్రౌండ్‌కు చేరుకుంటారు.
- 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.
- 9.10 గంటలకు జిల్లా అభివృద్ధిపై సీతక్క ప్రసంగిస్తారు.
- 9.30 గంటలకు స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తారు.
- 9.40 సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.
- 10.10 గంటలకు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేస్తారు.
- 11 గంటలకు స్టాల్స్‌ను పరిశీలిస్తారు.
- 11:10 గంటలకు వేడుకలు ముగుస్తాయి.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి : ఎమ్మెల్యే - 6లో

విద్యార్థులకు విద్యుదాఘాతం



మహదేవపూర్ ఆస్పత్రిలో విద్యార్థులు

- జాతీయ జెండాను సిద్ధం చేసుండగా ప్రమాదం
- స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చేరిక

మహదేవపూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ముగ్గురు విద్యార్థులతోపాటు స్కావెంజర్ గురువారం విద్యుదాఘాతానికి గురయ్యారు. స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో జాతీయ జెండాను సిద్ధం చేస్తున్న క్రమంలో కరెంటు షాక్ తగిలి స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చేరారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం జరగనున్న నేపథ్యంలో పాఠశాలలో జాతీయ జెండాను సిద్ధం చేస్తుండగా స్కూల్ సిబ్బందితోపాటు విద్యార్థులు ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో పాఠశాల భవనం నుంచి జెండా కర్ర (ఇనుప పైప్)ను స్కావెంజర్ నవీన్‌తో పాటు ఎనిమిదో తరగతి విద్యార్థులు నవనీత్, శ్రీరామ్, ఆరో తరగతి విద్యార్థి రాంచరణ్ కిందికి దింపేందుకు ప్రయత్నించారు. దీంతో ఆ బిల్డింగ్ పైనుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు తాకి షాక్‌కు గురయ్యారు. ఒక్క సారిగా విద్యుదాఘాతంతో శ్లాబ్‌పైనే నలుగురూ పడిపోయి స్వల్ప గాయాల పాలయ్యారు. వీరిని హుటాహుటిన మహదేవపూర్ సామాజిక ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. వీరికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. అయితే.. విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు పనులు చేయించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఉత్తమ ఉద్యోగులు వీరే..

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఉత్తమ అధికారులను కలెక్టర్ దివాకర ప్రకటించారు. వివిధ శాఖల్లో ఆయా హోదాల్లో పనిచేస్తున్న వారి సేవలను గుర్తిస్తూ 289 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఆ జాబితాను గురువారం వెల్లడించారు.

జిల్లా అధికారులు : ఎస్.వెంకటేశ్ (ములుగు ఆర్డీవో), ఓ.దేవరాజ్ (డీపీవో ములుగు), ఎం.సర్దార్‌సింగ్ (డీసీవో ములుగు), బి.రాంపతి(డీఎం, సివిల్ సప్లయ్), రఫీఖ్ (డీపీఆర్, ములుగు).

రెవెన్యూ శాఖ : ఎ.రమాదేవి (డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), ఎం.శివకుమార్ (సూపరింటెండెంట్), బి.గిరిబాబు (తహసీల్దార్), సురేష్‌బాబు(నాయబ్ తహసీల్దార్), ఎం.నితీష్(నాయబ్ తహసీల్దార్), కె.చంద్రశేఖర్ (నాయబ్ తహసీల్దార్), మమత(నాయబ్ తహసీల్దార్), ఎస్.దేవేందర్ (ఈడీఎం), ఎమ్డీ.లాల్‌పాషా, ప్రన్యూష, కె.నాగన్న(సీనియర్ అసిస్టెంట్), ఎన్.కుమారస్వామి, పి.విజేందర్(గిర్దావర్), ఎం.మురళి మనోహర్‌కుమార్, ఎస్.రాకేష్, ప్రణయ్‌రాజ్ (జూనియర్ అసిస్టెంట్), కె.ప్రవీణ్, బి.రాజ్‌కుమార్(జూనియర్ అసిస్టెంట్), కె.సత్యనారాయణ(సర్వేయర్), జి. శ్రీనివాస్ (సీసీ), క్రాంతి(సీసీ), సందీప్ (రికార్డు అసిస్టెంట్), ఎం.భిక్షపతి (ఆఫీస్ సబార్డినేట్), ఎం.రాకేష్, ఎం.రవీందర్ (దఫేదార్), స్పందన (చైన్‌మెన్), లక్ష్మి(ఆఫీస్ సబార్డినేట్), దేవేందర్ (డ్రైవర్), శివ(డ్రైవర్), కృష్ణారెడ్డి (ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి).

పోలీసు శాఖ: ఎ.శ్రీనివాస్(సీఐ),సీ.హెచ్.వెంకటేశ్వర్‌రావు(ఎస్సై), ఇ.వెంకటేశ్(ఎస్సై), సురేష్, రాజమౌళి, దుర్గాప్రసాద్ (హెడ్‌కానిస్టేబుల్), ప్రవీణ్, వెంకన్న, రమేష్, శంకర్, సాంబయ్య, నాగరాజు, రాజు(పీసీ), రాజేందర్, చందన్, కె.రాజు, భరత్(ఏఆర్ పీసీ), ఎం.విజయలక్ష్మి, సుష్మారాణి, సౌజ న్యశ్రీ, సంధ్య, శిరీష(కానిస్టేబుల్), వెంకన్న, ఆనంద్ ప్రసాద్(జూనియర్ అసిస్టెంట్).

వ్యవసాయశాఖ: ఎమ్డీ.వాజిద్(ఏవో), యువరాణి(ఏఈవో), రంజిత్‌కుమార్(జూనియర్ అసిస్టెంట్).

ఆయుష్ శాఖ: డి.సంధ్య(మెడికల్ ఆఫీసర్), ఎన్.లీచంద్ర (డీపీఎం), గౌస్ పాషా(ఎస్ఎన్‌వో).

బ్యాంకర్లు: రంజిత్‌కుమార్ (ఫీల్డ్ ఆఫీసర్), లక్ష్మణ్‌స్వామి (ఫీల్డ్ ఆఫీసర్), సుమన్(బ్రాంచ్‌మేనేజర్).

బీసీ సంక్షేమ శాఖ: సడాలు(హెచ్‌డబ్ల్యూవో), రత్నాకర్(ఆపరేటర్).

సివిల్ సప్లయ్ :మహ్మద్ తాహెర్‌అలీ (డీఈవో), ఎ.నరేష్(డీఈవో ఔట్‌సోర్సింగ్), మహేష్(డ్రైవర్), సత్యం(వాచ్‌మెన్).

సహకార శాఖ : దేవేందర్‌రావు (అసిస్టెంట్ రిజిస్ట్రార్), ఎం.రాజేష్ (సీనియర్ ఇన్‌స్పెక్టర్), గుణతేజస్వినిదేవి(జూనియర్ అసిస్టెంట్), అజయ్(క్లర్క్).

ఉన్నత విద్యాశాఖ: సి.హెచ్.భాస్కర్(అసోసియేట్ ప్రొఫెసర్), నాగమణి (అసిస్టెంట్ ప్రొఫెసర్), కె.శ్రీనివాస్(ఆఫీస్ సబార్డినేట్).

నర్సింగ్ కళాశాల : సుధారాణి (ప్రిన్సిపాల్), రాజమణి(వైస్ ప్రిన్సిపాల్).

ఇంటర్ విద్య :అశోక్(ప్రిన్సిపాల్), పోశం (జూనియర్ అసిస్టెంట్), రమేష్ (ల్యాబ్ అసిస్టెంట్), సారంగపాణి(లైబ్రే రియన్).

పాఠశాల విద్య :సాంబయ్య(కోఆర్డినేటర్), సతీష్‌కుమార్(సీనియర్ అసిస్టెంట్), నరేష్(జూనియర్ అసిస్టెంట్).

ఉపాధి శాఖ :షాహిద్ ఉల్ ఇస్లాం (జూనియర్ అసిస్టెంట్).

అగ్నిమాపక శాఖ :నరేష్ (లీడింగ్ ఫైర్‌మెన్), రాజు(ఫైర్‌మెన్).

మత్స్యశాఖ :నిహారిక (ఫీల్డ్ అసిస్టెంట్)

అటవీశాఖ :మధుబాబు(డిప్యూటీ రేంజర్), రవికుమార్ (డిప్యూటీ రేంజర్), సంధ్యారాణి (బీట్ ఆఫీసర్), రాంబాబు(బీట్ ఆఫీసర్), రాజు(బీట్ ఆఫీసర్), వైద్యనాథ్ (డీపీవో), అప్సరున్నీసాబేగం (డిప్యూటీ రేంజ్ ఆఫీసర్), ఆదినారాయణ(సెక్షన్ ఆఫీసర్), బాలకృష్ణ (బీట్ ఆఫీసర్), సుమలత (సీనియర్ అసిస్టెంట్), మున్నా(సెక్షన్ ఆఫీసర్), బాలకృష్ణ(డిప్యూటీ రేంజ్ ఆఫీసర్), భిక్షపతి(సెక్షన్ ఆఫీసర్), ప్రసాద్(బీట్ ఆఫీసర్), దేవయ్య(సెక్షన్ ఆఫీసర్), అహ్మద్ (టెక్నికల్ ఆఫీసర్), ప్రశాంత్‌సాగర్ (డాటా ఎంట్రీ ఆపరేటర్), నరహరి (జూనియర్ అసిస్టెంట్)

హార్టీ, సెరీకల్చర్: లావణ్య (హార్టీకల్చర్ ఆఫీసర్), వినోద్‌కుమార్ (మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్), ప్రభాకర్‌రావు(అకౌంటెంట్)

నీటిపారుదల శాఖ: నదయ్య (డిప్యూటీ ఈఈ), సుష్మ(ఈఈ), సౌమ్య (ఏ ఈ), రాజమౌళి(ఏఈ), రవీందర్(సీనియర్ అసిస్టెంట్).

మార్కెటింగ్ శాఖ: రాజు(సూపర్‌వైజర్), రంజిత్ (డాటా ఎంట్రీ ఆపరేటర్).

వైద్య ఆరోగ్యం : రణధీర్(జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్), రిషిత (మెడికల్ ఆఫీసర్), డాక్టర్ స్నేహారెడ్డి (ఎంఎల్ హెచ్‌పీ) జె.సురేష్‌బాబు(ఎంపీహెచ్‌ఈవో), రమాలక్ష్మి(ఎంపీహెచ్ఎస్), సీతారాం(ఎంపీహెచ్‌ఏ), పూజిత (జూనియర్ అసిస్టెంట్), సురేందర్(108 ఈఎంటీ), సుమన్ (ఆరోగ్యశ్రీ టీంలీడర్), సంపత్ రావు (సీహెచ్‌వో)

మైనారిటీ వెల్ఫేర్ :ప్రత్యూష (జూనియర్ లెక్చరర్), రాణి (టీజీటీ), ఆస్మా(డీఈవో), వాహెదున్నీసా(ఓఎస్)

మిషన్ భగీరథ: సాయిచందన(ఏఈ), శైలజ(ఈఈ), ఓదెలు (హెల్పర్)

ఎన్పీడీసీఎల్ : ఫరీద్ (అసిస్టెంట్ లైన్‌మన్), శ్రీనివాస్(అసిస్టెంట్ లైన్‌మన్), ఇస్పాక్(అసిస్టెంట్ లైన్‌మన్), నవీన్‌కుమార్ (అసిస్టెంట్ లైన్‌మన్), మొగిలి(అసిస్టెంట్ లైన్‌న్)

పంచాయతీరాజ్ శాఖ :రహీమొద్దీన్, శ్రీనివాస్, శ్రీకాంత్(ఎంపీవో), రోహిత్ కుమార్, నర్సయ్య (జూనియర్ అసిస్టెంట్), రాజందర్(ఆఫీస్ సబార్డినేట్), స్వాతి, శ్రీధర్, రుక్సాన, కుమారస్వామి, రేవతి, రఘు, సారయ్య, శ్వేత, రాజశేఖర్, జ్ఞానేశ్వరి, సతీష్‌కుమార్, శ్రీనివాసరావు, మనోజ్‌కుమార్, రంజిత్, అజ్మత్‌పాషా, రాజ్యలక్ష్మి, శిరీష, ప్రభాకర్, శృతి, జనార్ధన్ (పంచాయతీ సెక్రటరీలు), రాంబాబు, సంపత్(కంప్యూటర్ ఆపరేటర్), జలేందర్, నర్సయ్య, ఓదెలు(ఎంపీడబ్ల్యూ), వెంకన్న (కారోబార్)

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ :రాజు(డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్), దినేష్ (డీఈ), ప్రభుచరణ్(ఏఈ), లక్ష్మణ్ (సీనియర్ అసిస్టెంట్).

ప్లానింగ్ డిపార్టుమెంట్ :వంశీ(ఎండీఎస్‌వో)

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టు : అనూప్‌కుమార్ (చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), శ్రీనివాస్ (సూపరింటెండెంట్), కుమారస్వామి(స్టెనోగ్రాఫర్), సంధ్యారాణి, గౌస్‌షరీఫ్, మోహన్‌లాల్, జితంసింగ్(సీనియర్ అసిస్టెంట్), రాజేశ్వర్‌రావు, రవీందర్ (సూపరింటెండెంట్).

ఎక్సైజ్ శాఖ :నవీన్, రమేష్, భగవాన్‌నాయక్(కానిస్టేబుల్).

హౌసింగ్ శాఖ :రాజశేఖరం(అసిస్టెంట్ మేనేజర్), కృష్ణమూర్తి (డీఈ), మనస్విని (ఏఈ).

రోడ్లు, భవనాలు :అవినాష్(ఏఈ), శ్రీనివాస్(గ్యాంగ్‌మెన్).

షెడ్యూల్ కులాల అభివృద్ధి :వెంకటేష్(జీఏసీటీ), రాజు(వాచ్‌మెన్).

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ :రాజనర్సయ్య (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్), గంగాధర్(సీని యర్ అసిస్టెంట్).

రవాణాశాఖ :సృజన్‌బాబు(టెక్నికల్ సపోర్టు ఇంజనీర్).

గిరిజన సంక్షేమం :శ్రీనివాస్ (మేనేజర్), అనిల్ (డీటీ), ప్రభాకర్ (పెసా జిల్లా కోఆర్డినేటర్), వెంకన్న (డిప్యూటీ తహసీల్దార్), శం కర్ (జూనియర్ అసిస్టెంట్), హేమంత్(ఆఫీస్ సబార్డినే ట్), శ్రీనివాస్(సీసీ), వినోద్ (దఫేదార్), ప్రశాంత్ (డ్రైవర్).

పశు సంవర్ధకశాఖ :రమేష్(అసిస్టెంట్ సర్జన్), కుమారస్వామి(లైవ్‌స్టాక్ అసిస్టెంట్), రజిని(జూనియర్ అసిస్టెంట్), వినోద్‌కుమార్ (గోపాలమిత్ర).

టీజీఎస్ ఆర్టీసీ :సురేష్‌బాబు (సూపరింటెండెంట్), శ్యాంసుందర్ (అసిస్టెంట్ క్లర్క్), రవీందర్ (కండక్టర్), సారయ్య(డ్రైవర్).

మహిళా, శిశు సంక్షేమశాఖ : ఓదెలు (డీసీపీవో), నాగేంద్ర, మీర్జామొహిదుద్దీన్(సీనియర్ అసిస్టెంట్), కమరున్నీసాబేగం(సూపర్‌వైజర్), కవిత, విమలమ్మ, సుమతిరాణి, వసంత, చంద్రకళ, గంగమ్మ, విజయలక్ష్మి(అంగన్‌వాడీ టీచర్), విమలమ్మ, ముత్తమ్మ, స్వరూప, సమ్మక్క(హెల్పర్).

యువజన, క్రీడలశాఖ :సతీష్, శ్రీరాం(కోచ్),

గ్రంథాలయ సంస్థ:నిఖిల్ (సీనియర్ అసిస్టెంట్),సమ్మక్క (లైబ్రే రియన్).

జిల్లా ప్రజాపరిషత్ :పద్మ (సూపరింటెండెంట్), రాజేందర్(సీనియర్ అసిస్టెంట్), సోఫియా సుల్తానా (జూనియర్ అసిస్టెంట్), బాలాజీ విశ్వనాథ్ (టైపిస్టు), హర్షవర్ధన్(ఆఫీస్ సబార్డినేట్).

ఇంటెలిజెన్స్ డిపార్టుమెంట్: ఎమ్డీ.ఆరిఫ్‌అర్షద్(జోనల్ సబ్ ఇన్‌స్పెక్టర్), అన్వర్ సిద్దిక్(హెడ్ కానిస్టేబుల్), క్రాంతికుమార్(కానిస్టేబుల్).

5వ బెటాలియన్ : దాసు, సురేష్(హెడ్ కానిస్టేబుల్), విజయ్‌కుమార్, అనిల్, సతీష్, కుమార్, వినయ్, రాజశేఖర్, అజయ్, విష్ణు (కానిస్టేబుల్).

రూరల్ డెవలప్‌మెంట్ : భద్రు(ఎంపీడీవో), విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, బాపుసింగ్, మల్లికార్జున్, స్వప్న(సీవో), ఉస్మాన్‌పాషా(అటెండర్). చరణ్‌రాజ్, అంకూస్(ఏపీవో), అనిల్(ఈసీ), శ్రీనివాస్(జేఈ), శిరీష, కుమారస్వామి(టెక్నికల్ అసిస్టెంట్), ఆదినారాయణ(ఫీల్డ్ అసిస్టెంట్), అప్పారావు(ఏపీఎం), సుభాషిణి(సీసీ), పద్మ (ఏఏ), సాయిబాబు (ఓఏ), రమాదేవి (వీవోఏ).

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ : వెంకటేశ్వర్లు (ప్రిన్సిపాల్), సురేష్‌బాబు (జూనియర్ లెక్చరర్), యాదగిరి(పీజీటీ), తిరుపతి (టీజీటీ), వెంకటరెడ్డి (డీడీ), సాంబయ్య (రికార్డు అసిస్టెంట్).

ఎన్జీవోస్ :సాంబశివరెడ్డి

క్వాలిటీ కంట్రోల్ డిపార్టుమెంట్ : విద్యాసాగర్ (ఏఈ).

పర్యాటకశాఖ :ధన్‌రాజ్ (డీఈ), చిరంజీవి (జూనియర్ అసిస్టెంట్), వెంకటేష్, విజయ్ (గైడ్).



గోదావరి వద్ద భక్తుల రద్దీ

కాళేశ్వరంలో భక్తుల రద్దీ

మహదేవపూర్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కాళేశ్వరం వద్ద గురువారం భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ముక్తీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఏర్పాట్లు చేశారు.

కాళేశ్వరాలయంలో టెండర్లు

మహదేవపూర్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఆలయంలో గురువారం టెండర్లను ఈవో మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీల్డ్ టెండర్, బహిరంగ వేలం కలిపి ఆరు టెండర్లు నిర్వహించారు. టెండర్ పర్యవేక్షణాధికారిగా బిల్లా శ్రీనివాస్ వ్యవహరించారు. భక్తుల పాదరక్షలు, బ్యాగులు, లగేజీ భద్రపరచడానికి హక్కుకు రూ.2 లక్షలు, స్వామివార్ల ఫొటోలు, చరిత్ర పుస్తకాలు విక్రయించేందుకు రూ 3 లక్షల 2 వేలకు టెండర్లు దాఖలయ్యాయి. మిగతా నాలుగు టెండర్లు సరైన పాటదారులు రాకపోవడంతో వాయిదా పడ్డాయి. గురువారం నిర్వహించిన టెండర్ల ద్వారా దేవస్థానానికి రూ.5 లక్షల 2 వేల ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూటీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు యాకూబ్‌రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ పింగిరి శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు ఈ ధర్నాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, మాజీ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, కాసర్ల రమేష్, మండల అధ్యక్షులు ఎస్కే లైయిామ్, మద్దెల నాగేశ్వరరావు, సానికొమ్ము ముకుందరెడ్డి, అడిచెర్ల రాజయ్య, దబ్బకట్ల సుధాకర్, తొంగిలి వెంకటేశ్వర్లు, ధర్మయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇళ్లలో చోరీ

● 14 గ్రాముల బంగారం, 20 తులాల వెండి అపహరణ

ఇనుగుర్తి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఇనుగుర్తి మండల కేంద్రంలో బుధవారం రాత్రి వల్లంల ఉప్పమ్మ, వల్లంల శాంతమ్మ ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తు లు చోరీకి పాల్పడ్డారని కేసముద్రం ఎస్ఐ2 గంగారపు కరుణాకర్ తెలిపారు. ఊరిచివరన ఉండే వీరు ఇంటికి తాళం వేసి ఒకరు గ్రామంలో, మరొకరు చెట్లముప్పారంలోని బంధువుల ఇళ్లకు వెళ్లారు. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు బ యట తాళం పగులగొట్టి ఇళ్లలోకి ప్రవేశించి ఇళ్లలోని బీరువాలను పగుల గొట్టి 14 గ్రాముల బంగారు ఉంగరం, కమ్మలు, ముక్కుపుడక, 20 తులాల వెండి ప ట్టీలు చోరీ ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు. గురువారం బాధితులు ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్ఐ వివరించారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

కాటారం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి):మండలంలోని కాటారం, ఒడిపిలవంచ, బొప్పారం గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సబ్ సెంటర్ల ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరాలు నిర్వహించారు. శిబిరాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్యులు, సిబ్బంది అవగాహన కల్పించారు. దోమల నియంత్రణ కోసం ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పలు వాడల్లో తిరిగి నిల్వ ఉన్న నీటిని పారబోశారు. కార్యక్రమాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పీలు ప్రియాంక, తిరుపతిరెడ్డి, గీత, హెచ్‌ఈవో స్వామి, హెచ్‌వీ సరళ, హెల్త్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వరద సహాయక చర్యలకు రూ.కోటి

అన్ని జిల్లాలకు కేటాయిస్తాం

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భూపాలపల్లి కలెక్టరేట్/ములుగు కలెక్టరేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): వరద సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకూ రూ.కోటి చొప్పున విడుదల చేస్తున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుంచి సీఎస్ రామకృష్ణారావుతో కలిసి మంత్రి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై సమీక్షించారు. భూపాలపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రాహుల్ శర్మ, ములుగు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ దివాకర పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యోగుల సెలవులు రద్దు చేసి, వెనక్కి పిలిపించాలన్నారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. వాతావరణశాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడా ప్రాణ, ఆస్తినష్టం సంభవించకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు ముందస్తుగా రూ.కోటి చొప్పున నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని కేటాయిస్తామని తెలిపారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని, రోడ్లు, కాజ్‌వేల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల డ్యామేజ్ ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపల్ కార్యదర్శిస్థాయి అధికారిని నియమించి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అనుకోని సంఘటనలు జరిగితే ఎన్డీఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో భూపాలపల్లి అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ములుగు అదనపు కలెక్టర్ సంపత్‌రావు, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్, ములుగు ఇరిగేషన్ సీఈ కుమారస్వామి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్, డీఎంహెచ్‌వో గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
● కలెక్టర్, ఎస్పీతో కలిసి పోలీస్ సర్కిల్ కార్యాలయం ప్రారంభం



సీఐ కరుణాకర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే

గణపురం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని నూతన పోలీస్ సర్కిల్ కార్యాలయ ప్రారంభోత్సవానికి గురువారం ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పాల్గొన్నారు. అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కార్యాలయాన్ని ప్రారంభించారు. తొలి సీఐగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్‌రావును శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నూతన సర్కిల్ ఏర్పాటు సంతోషకరమైన విషయమని, దీంతో శాంతిభద్రతలు మరింత పటిష్టమవుతాయని అన్నారు. మండలంలో ఇప్పటికే కేటీపీపీ, సింగరేణి గనులు ఉన్నాయన్నారు. గాంధీనగర్ గుట్టలను సైతం పారిశ్రామిక కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కోటగుళ్లు, రెడ్డిగుడి, గణపసముద్రంలో బోటింగ్, పాండవుల గుహలు, మైలారం సున్నపు గుహలు, బుగులోని వెంకటేశ్వర్లస్వామి ఆలయం, నాపాక ఆలయాలను అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్‌రావు, సీఐ మల్లేష్, నరేష్, ఎస్సైలు అశోక్, అమూల్య, సందీప్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో భాస్కర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండాయి వాసులు అధైర్యపడొద్దు

అడిషనల్ కలెక్టర్ మహేందర్

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి) : కొండాయి వాసులకు శాశ్వత నిర్మాణాల కోసం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, గ్రామస్థులు అధైర్యపడొద్దని అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని దొడ్ల, మల్యాల, కొండాయి తదితర గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తోందని అన్నారు. దీంతో జంపన్నవాగు వద్ద ఏర్పాటు చేసిన పడవలో ఎక్కి వాగు దాటి మల్యాల, కొండాయి గ్రామాలకు చేరుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా నివాసయోగ్యమైన స్థలాల్లో పక్కా ఇండ్ల నిర్మాణాలను చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అధికారులకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

అడ్డుకున్న దొడ్ల గ్రామస్థులు

తమ భూములను ఎవరికీ ఇవ్వొద్దని అడిషనల్ కలెక్టర్ మహేందర్‌ను దొడ్ల గ్రామస్థులు కోరారు. ఎన్నో ఏళ్ల క్రితం సాగుచేసుకున్న భూములను కొండాయి వాసులకు కేటాయించొద్దని ఆయన్ను అడ్డుకున్నారు. కొండాయి గ్రామానికి వస్తున్న క్రమంలో దొడ్ల గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి అడిషనల్ కలెక్టర్ వాహనాన్ని ఆపి నిరసన వ్యక్తం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తామని, గ్రామస్థులు అధైర్యపడొద్దని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ జగదీశ్వర్, తదితరులు ఉన్నారు.



జంపన్నవాగుపై పడవలో కొండాయికి వెళ్తున్న అడిషనల్ కలెక్టర్

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు బుద్ధి చెబుతాం

● బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి

కృష్ణకాలనీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆదేశానుసారం 20 మందితో బీజేపీ పూర్తి కమిటీని ప్రకటించినట్టు చెప్పారు. ఆరుగురు ఉపాధ్యక్షులు, మరో ఆరుగురిని సభ్యులుగా నియమించినట్లు వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతీ ఒక్కరు ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవేయాలన్నారు. కొంత మంది బీజేపీ కార్యకర్తలమని చెప్పుకొని పాఠశాలలు, కళాశాలల్లో వసూళ్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారికి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బీజేపీలో అలా వసూళ్లు చేసే సంస్కృతి లేదని స్పష్టం చేశారు.

అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. సభ్యులుగా దాసరి తిరుపతిరెడ్డి, మోరే రవీందర్‌రెడ్డి, వేషాల సత్యవతి, కోడెపాక స్వరూప, సాలమ మధుసూదన్‌రెడ్డి, గొర్రె శశికుమార్ ప్రధాన కార్యదర్శులుగా దొంగల రాజేందర్, తాటికొండ రవికుమార్, పెండాల రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శులుగా మరో ఆరుగురిని ఎంపిక చేసినట్లు ప్రకటించిన ఆయన నూతన కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	7720	5300
మక్కలు	2112	1521
కందులు	5723	3022
పెసళ్లు	7022	3022
పల్లికాయ (సూక)	6200	3450
పల్లికాయ (పచ్చిది)	4900	1575
పసుపు (కాడి)	12003	9534
పసుపు (గోల)	10509	8700
తేజ మిర్చి	10000	8500
తేజ ఏసీ	14000	11500
వండర్‌హాట్	15000	6000
వండర్‌హాట్ ఏసీ	14500	11500
యూఎస్341ఏసీ	14300	7000
దీపిక	9000	8000
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	3000

- వరంగల్ వ్యవసాయం



గవర్నర్ తేనేటి విందుకు సాంబశివరెడ్డికి ఆహ్వానం

మంగపేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అధికారిక నివాసం రాజ్‌భవన్‌లో ప్రముఖులతో శుక్రవారాం నిర్వహిస్తున్న ఎట్ హోం కార్యక్రమంలో పాల్గొనేందుకు జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడునాసిరెడ్డి సాంబశివరెడ్డికి ఆహ్వానం అందింది. ఈ మేరకు గురువారం తనకు లేఖ అందిందని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాయంత్రం 5 గంటలకు ప్రముఖులతో నిర్వహిస్తున్న ఎట్‌హోం కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో కలిసి పాల్గొననున్నట్టు పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం రావడానికి కృషి చేసిన మంత్రి సీతక్క, ఎంపీ బలరాంనాయక్, కలెక్టర్ దివాకరకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

స్వాతంత్ర్యం.. మా జన్మహక్కని..

» స్వాతంత్ర్య పోరాటంలో గర్జించిన ఓరుగల్లు
» క్విట్ ఇండియా తొలి స్పందన ఇక్కడే
» ఖిలాఫత్ ఉద్యమంతో ప్రారంభం
» పూల్‌పాడ్‌లో మద్య నిషేధానికి తొలి బీజం
» ఊరూరా చరఖా ఉద్యమం
» గాంధీజీ రాకతో కొత్త చైతన్యం
» సర్వస్వం త్యాగం చేసిన ఎందరో యోధులు
» 1920 -1948 మధ్య పోరాట ఘట్టాలెన్నో..

దేశమాత సంకెళ్లను తెంచడానికి భారత ప్రజలు నాడు జరిపిన పోరాటంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కూడా ప్రముఖ పాత్ర పోషించింది. అటు స్వాతంత్రోద్యమం, ఇటు హైదరాబాద్ రాష్ట్ర విమోచనోద్యమం... ఏక కాలంలో రెండు ఉద్యమాలను పటిష్ఠంగా నిర్వహించిన అపూర్వమైన, ఉద్విగ్నమైన ఉద్యమ చరిత్ర కలిగిన జిల్లా ఇది. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో తమ ప్రాణాలను పణంగా పెట్టారు. జీవితాలను త్యాగం చేశారు. సత్యాగ్రహాలు చేశారు. జైళ్లకు వెళ్లారు. బ్రిటిష్‌వారిని దేశం నుంచి తరిమికొట్టేందుకు మహాత్మా గాంధీ ఇచ్చిన అన్ని పిలుపులను ప్రజలు అందిపుచ్చుకున్నారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రధాన ఘట్టంగా నిలిచిన 1920 నాటి ఖిలాఫత్ ఉద్యమం నుంచి ప్రారంభమైన జిల్లా ప్రజల పోరాటం 1948 నిజాం ప్రభువును గద్దె దించే వరకూ కొనసాగింది. 79 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగిన ప్రధాన ఘట్టాలను ఒకసారి అవలోకిద్దాం.

హనుమకొండ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): 1920లో మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రారంభమైన ఖిలాఫత్ ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చింది. వరంగల్ జిల్లా ప్రజలు కూడా విదేశీ పాలనపై సమర శంఖం పూరించారు. అదే వరంగల్ జిల్లా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మొదటి ఘట్టం. ఖిలాఫత్ ఉద్యమం జిల్లాలో 1920 మార్చి, ఏప్రిల్ మాసాల్లో తీవ్ర స్థాయిలో జరిగింది. జనగామ ప్రాంతంలో పెద్ద ఎత్తున సాగింది. గాంధీజీ ఆశయాలైన ఖద్దర్ దుస్తుల వాడకం, మద్యపాన నిషేధానికి ఆయన పిలుపు మేరకు జిల్లా స్వాతంత్ర్య సమర యోధులు నలుమూలల ప్రచారం చేశారు.

ప్రజలంతా ఉద్యమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనేలా దేశభక్తి భావనను వ్యాప్తి చేశారు. ఆచరణలో ఆయా కార్యక్రమాలను సఫలం చేసేందుకు స్వదేశీ ఉద్యమానికి ఊపునిచ్చేందుకు వరంగల్ ఖద్దర్ నూలు వడికే చరఖాలను తయారు చేసే ఖార్కానాలను స్థాపించారు. వాటిని జిల్లాలోని మారుమూల పల్లెలకు సైతం పంపిణీ అయ్యేలా చూశారు. మద్యపాన వ్యతిరేక ప్రచారంలో భాగంగా పూల్‌పాడ్ గ్రామంలో వందలాది మంది ప్రజలు తాము మద్యం ముట్టబోమని ప్రమాణం చేశారు. ఆ విధంగా స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా మద్యపాన నిషేధ కార్యక్రమానికి ఆ రోజుల్లోనే వరంగల్ జిల్లాలో బీజం పడింది. ప్రజల్లో చైతన్యం వెల్లివిరుస్తుంటే మరో వైపు హైదరాబాద్ నిజాం రాజు బెంబేలెత్తిపోయాడు. అందువల్ల స్వాతంత్రోద్యమ పోరాటాన్ని అణచివేయడానికి పూనుకున్నాడు. స్వాతంత్ర్య పోరాట యోధులపై అనేక ఆంక్షలు విధించాడు. అడుగడుగునా నిర్బంధాలు సృష్టించాడు.



ఆంధ్రజన సంఘం సభ

1920 దశకంలో స్వాతంత్ర్యోద్యమ జ్వాలలు దేశంలో బలీయంగా వీస్తున్న తరుణంలో నిజాం రాజ్యంలోని తెలంగాణ ప్రాంతంలో నిజాం రాష్ట్ర అంధ్రజన సంఘం, అంధ్ర జన కేంద్ర సంఘం ఏర్పడి ప్రజల్లో విద్యా వికాసానికి కృషి చేస్తుండేవి. 1924 ఏప్రిల్ 1న ఆంధ్రజన సంఘం హనుమకొండలో మొట్టమొదటి సమావేశాన్ని నిర్వహించింది. ఆంధ్రజన సంఘానికి బలీయమైన రాజకీయ ఉద్దేశాలు లేకపోయినా నిజాం నిరంకుశ పాలనను ఎదిరించే దిశగా ప్రజలను విద్యావంతులను చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. నాడు ఈ సమావేశంలో పాల్గొన్న పెద్దలు స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేశారు. వారిని మరింత ఉత్తేజితులను చేశారు.

స్వదేశీ ఉద్యమం

1933లో స్వదేశీ ఉద్యమాన్ని విజయవంతం చేసే దిశగా వరంగల్ ఒక్కుమ్మడిగా ముందుకు కదలింది. స్వదేశీ ఉద్యమాన్ని పట్టణ, గ్రామ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ముఖ్యంగా చరఖాలను హైదరాబాద్ నుంచి తెప్పించి శిక్షణ ఇప్పించారు. స్వదేశీ పత్రికల ముద్రణ, స్వదేశీ పుస్తక విక్రయశాలలను నెలకొల్పారు. ప్రజలకు చౌకగా పుస్తకాలను విక్రయించడం, ఖాదీధారణ, ప్రచారం మొదలైనవాటిని చేపట్టారు. ఎంఎస్ రాజలింగం, బండారు వీరమల్లు ప్రసాద్, ఏటూరి వెంకటేశ్వర్‌రావు మొదలైనవారు 1932 నుంచి వరంగల్‌లో ఖాదీ ప్రచారాన్ని ఒక ఉద్యమంలా సాగించారు.

ఎంఎస్ రాజలింగం స్వయంగా శిక్షణ పొందడానికి 1941లో గాంధీజీ సేవా గ్రామ్‌లో చేరారు. రామా చంద్రమౌళి, రంగనాయకులు, దుగ్గిశెట్టి వెంకటయ్య, గొడిశాల శంకరయ్య, మద్ది జనార్దన్, కొమరగిరి నారాయణ మొదలైనవారు ఊరూరా తిరిగి ఖాదీని స్వదేశీ భావాలను ప్రచారం చేశారు.

ఆంధ్ర మహాసభలు

స్వాతంత్ర్య పోరాటాన్ని నిర్వహిస్తున్న సంస్థల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతున్న తరుణంలో వరంగల్ జిల్లా నాయకులు మౌలికమైన నిర్ణయాలు తీసుకునేందుకు తొమ్మిదో మహాసభను 1942లో వరంగల్ జిల్లా ధర్మారం గ్రామంలో నిర్వహించారు. అంతకు ముందు ఏడో సదస్సును వరంగల్ జిల్లాలోని ధర్మసాగర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో నిర్వహించారు. స్వాతంత్య పోరాటంలో ప్రజలను మరింత భాగస్వాములను చేయడానికి అంధ్ర సారస్వత పరిషత్ మహాసభలను వరంగల్ కోటలో నిర్వహించారు.

జాయిన్ ఇండియా

రామానందతీర్థ ఇచ్చిన జాయిన్ ఇండియన్ యూనియన్ అన్న పిలుపు మేరకు 1947 ఆగస్టు 7 నుంచి వరంగల్ జిల్లాలో హర్తాళ్లు, పాఠశాలల బహిష్కరణ వంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. మల్కాపూర్‌లో నిర్వహించిన ఆంధ్ర మహాసభల తర్వాత ఉద్యమం నుంచి కమ్యూనిస్టులు వేరయ్యారు. తత్ఫలితంగా ఆంధ్ర జాతీయ పక్షం నిర్మాణమైంది. బూర్గుల రామకృష్ణారావు, కుందుముల నర్సింహారావు, జమలాపురం కేశవరావు, కొండా వెంకటర రంగారెడ్డి, గెల్ల కేశవరావు, మాడపాటి హనుమంతరావు, పీవీ నరసింహారావు, టి.హయగ్రీవాచారి తెలంగాణ అంతటికి ఉద్యమ సారథులుగా నిలిచారు. ఎట్టకేలకు 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయువులను పీలుస్తుండగా నిజాం ప్రభుత్వ పరిధిలోని తెలంగాణ ప్రాంత ప్రజలకు మాత్రం ఆ ఆనందం దక్కలేదు. ఆ తర్వాత జరిగిన నిజాం వ్యతిరేక పోరాటంలో కూడా వరంగల్ ప్రజలు వీరోచితంగా పాల్గొన్నారు. 1948 సెప్టెంబర్ 17న పోలీసు చర్యతో అసలైన స్వేచ్ఛా ఫలాన్ని ఆస్వాదించారు.

గాంధీజీ రాక

1945 ఫిబ్రవరి 5న గాంధీజీ వరంగల్‌కు వచ్చారు. వరంగల్ ప్రతినిధిగా వెళ్లిన బండారు చంద్రమౌళీశ్వరరావు గాంధీజీ వరంగల్ సందర్శన కార్యక్రమాన్ని నిర్ణయించుకొని వచ్చారు. గాంధీజీ వరంగల్ రైల్వేస్టేషన్‌లో దిగారు. స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఘట్టం వరంగల్ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగింది. తండోపతండాలుగా వచ్చిన ప్రజలు, నాయకులు అక్కడికక్కడే రూ. 12వేలను సమీకరించి స్వాతంత్రోద్యమ నిధిగా బాపూజీకి సమర్పించారు.

క్విట్ ఇండియా ఉద్యమంలో..

1942లోనే మహాత్మాగాంధీ పిలుపునిచ్చిన క్విట్ ఇండియా ఉద్యమానికి వరంగల్ జిల్లాయే ప్రప్రథమంగా స్పందించింది. క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఎంఎస్ రాజలింగం, శ్రీరాం చంద్రమౌళి, దుగ్గిశెట్టి వెంకటయ్య, ఆరెల్లి బుచ్చయ్య, బొలుగొడ్డు రంగనాయకులు, గొడిశాల కొమురయ్య, ఎలగందుల వైకుంఠం తదితర నాయకులను నిజాం ప్రభుత్వం 1942 అక్టోబర్ 8న అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఆ కాలంలోనే మహాత్మాగాంధీ ఓరుగల్లు గడ్డపై అడుగుమోపారు.

సత్యాగ్రహాలు

1938లో హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్‌ను ప్రారంభించినప్పుడు నిజాం ప్రభుత్వం దానిని నిషేధించింది. ప్రభుత్వ నిరంకుశ ధోరణులను ఎండగడుతూ వరంగల్ నుంచి తిరువరంగం హయగ్రీవాచారి, ఇటికాల మధుసూదన్‌రావు, పొట్లపల్లి రామారావు, బొలుగొడ్డు రంగనాయకులు వంటి పలువురు స్వాతంత్ర్య సమరయోధులు సత్యాగ్రహంలో పాల్గొని జైలుపాలయ్యారు. నిజాం ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌పై నిషేధం ఎత్తివేయకపోవడంతో జిల్లా నాయకులు ప్రత్యామ్నాయంగా ఆర్య సమాజాన్ని వేదికగా ఎంచుకున్నారు.

జ్ఞాపకాలు తప్ప, స్మృతి చిహ్నాలేవి?

» పదిల పరచడంలో నిర్లక్ష్యం
» స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను రికార్డు చేయడంలో అలసత్వం


వరంగల్ కోటలో శిథిలావస్థలో ఉన్న మొగిలయ్య ఇల్లు

హనుమకొండ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నిర్వహించిన పాత్ర ఎనలేనిది. స్వాతంత్ర్యం కోసం సమరయోధులు తమ సర్వస్వాన్ని ధారపోశారు. అనేక మంది జైళ్లకు వెళ్లారు. రజాకార్ల చేతుల్లో కొందరు ప్రాణాలు పోగొట్టుకున్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో చరిత్ర పుటల్లో నిలిచిపోయే అనేక పోరాట ఘట్టాలు చోటు చేసుకున్నాయి. కానీ అవన్నీ ఇప్పుడు కేవలం జ్ఞాపకాలుగానే మిగిలిపోయాయి. నాటి చారిత్రక ఘట్టాల స్మృతి చిహ్నాలు ఏ మాత్రం కనిపించడం లేదు. పాలకులు వాటిని సరైన రీతిలో పరిరక్షించకపోవడంతో క్రమంగా కనుమరుగై పోయాయి. జాతిని జాగృతం చేసే గత చరిత్రను రికార్డు చేసే ప్రయత్నం ఏదీ ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు జరగలేదు. ఆ దిశగా కనీసం ప్రయత్నాలు ప్రభుత్వం, జిల్లా పాలనా యంత్రాంగమూ చేయలేదు.


హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో మసక బారుతున్న స్వాతంత్ర్య సమరయోధుల పేర్లున్న శిలాఫలకం

మొగిలయ్య హాల్..

ఒకప్పుడు స్వాతంత్ర్య సమర పోరాటానికి కేంద్రంగా, స్వాతంత్ర్య సమరయోధులకు ఒక వేదికగా నిలిచిన వరంగల్ జేపీఎన్ రోడ్డులోని మొగిలయ్య హాల్ (స్మారక భవనం) క్రమంగా తన ఉనికిని కోల్పోతోంది. 1946లో వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసినందుకు రజాకార్లు జరిపిన దాడిలో హత్యకు గురైన బత్తిని మొగిలయ్య గౌడ్ స్మృత్యర్థం నిర్మించిన ఈ స్మారక మందిరంలో ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులు తరచూ సమావేశమయ్యేవారు. ఇందులో ఒక గ్రంథాలయాన్ని కూడా నిర్వహించేవారు. జాతీయ భావనల ఉద్దీపన కేంద్రంగా ఈ మందిరం విరాజిల్లింది. కానీ అది ఇప్పుడు అద్దెల ద్వారా ఆదాయం సమకూర్చిపెట్టే పక్కా కమర్షియల్ కాంప్లెక్స్‌గా మారిపోయింది. అలాగే వరంగల్ కోటలో రజాకార్ల చేతిలో మొగిలయ్యగౌడ్ హత్యకు గురైన ప్రాంతాన్ని కూడా స్మారక ప్రదేశంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేయలేదు. జాతీయ జెండా ఎగురవేసిన ప్రాంతాన్ని, మొగిలియ్య ఇంటిని సైతం పట్టించుకోలేదు. ఈ ఇల్లు క్రమంగా శిథిలావస్థకు చేరుకుంటోంది.

యోధుల జాడలేవీ?

నాటి స్వాతంత్ర్యం పోరాటంలో పాల్గొన్న యోధులు ఎవరో ఈ తరం తెలుసుకునే సమాచారం ఏదీ ప్రస్తుతం అందుబాటులో లేదు. వారి జీవిత చరిత్రలు గానీ, ఫొటోలు గానీ ఎక్కడా కనిపించడం లేదు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వరంగల్ నగరానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు చెక్కిన రెండు శిలాఫలకాలను హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో ప్రతిష్ఠించడం మినహా అంతకు మించిన చర్యలేవి తీసుకోలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న సమరయోధులు అనేక మంది ఉన్నారు. వారి పేర్లను కూడా సేకరించి ఒక స్మృతి చిహ్నాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఓపెన్ ఎయిర్ థియేటర్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు జమలాపురం కేశవరావు స్మారకార్థం హనుమకొండ బాలసముద్రంలోని ఆడిటోరియం కట్టాలన్న స్వాతంత్ర్య సమరయోధుల అభ్యర్థన అమలుకు నోచుకోలేదు. సమరయోధులు చాలాకాలం ఈ విషయంపై జిల్లా యంత్రాంగానికి వినతులు సమర్పించారు. ఈ పార్క్‌లో గతంలో ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్ ఉండేది. అక్కడే అన్ని హంగులతో ఆడిటోరియం నిర్మించాలన్న ప్రతిపాదన కాగితాలకే పరిమితమయ్యింది. ఈ స్థలంలో ప్రస్తుతం స్విమ్మింగ్ పూల్ వెలిసింది.

గాంధీ పర్యటన చిహ్నలేవీ?

వరంగల్‌లో మహాత్మాగాంధీ రాకకు సంబంధించిన ఒక్క స్మృతి చిహ్నం కూడా లేదు. 1945 ఫిబ్రవరి 5న గాంధీజీ వరంగల్‌కు వచ్చారు. గాంధీజీ వరంగల్ రైల్వేస్టేషన్‌లో దిగారు. స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ చారిత్రక ఘట్టం చోటు చేసుకున్న వరంగల్ రైల్వే స్టేషన్‌లో అందుకు సంబంధించిన స్మృతి చిహ్నాలు భద్రపరచలేదు.

పెన్సిల్ మొనపై జాతీయ జెండా



కాటారం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఓ ఉపాధ్యాయుడు తన సూక్ష్మ చిత్రకళా నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. పెన్సిల్ మొనతో జాతీయ జెండాను చెక్కాడు. భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయానికి చెందిన ఆర్ట్ టీచర్ రజనీకాంత్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ సమగ్రత, భక్తిని చాటే జాతీయ పతాకంతో శుభాకాంక్షలను తెలిపేలా చిత్రాలను పెన్సిల్ గ్రాఫైట్ మొనపై, చాక్‌పీస్‌లపై తయారు చేశాడు. పెన్సిల్ మొనపై 4మి.మీ ఎత్తు, 2మి.మీ వెడల్పు గల జాతీయ జెండాను చెక్కాడు. చాక్‌పీస్‌లపై సైతం 7మి.మీ ఎత్తు, 5మి.మీ వెడల్పుగల త్రివర్ణ పతాకాలను స్కల్ప్చరింగ్, మైక్రో ఆర్ట్ ద్వారా తయారు చేశాడు.

రారా కృష్ణయ్య..

• రేపే శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం
• ఉత్సాహపూరితంగా సాగనున్న ఉట్టి కొట్టే వేడుకలు
• అన్న వస్త్రదానం చేస్తే ఎంతో పుణ్యమని నమ్మకం


శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు (ఫైల్)

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహించుకునేందుకు యాదవ కులస్థులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పట్టణాలు, గ్రామాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది శ్రావణమాసం కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిథినాడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున యువత ప్రపంచ వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి, గోకులాష్టమి వేడుకలను ఆనందోత్సవాల నడుమ జరుకుంటారు. శ్రీకృష్ణాష్టమి రోజున చిన్నారులను శ్రీకృష్ణుని వేషధారణలో తయారు చేసి, పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలు నెరవేరుతాయని ప్రతీతి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఈనెల 16న శనివారం జరుపుకునేందుకు ప్రజలంతా సన్నద్ధమయ్యారు.

అష్ట ఘడియలు

ఆగస్టు 16 శనివారం ఉదయం 6 గంటల అష్టమి గడియలు ప్రారంభమై 7.30 అష్టమి ఘడియలు ప్రారంభమై ఉదయం 9 గంటలకు అష్టమి ఘడియలు ముగియనున్నాయి. ఉదయం 9 గంటల తర్వాత మంచిఘడియలు ఉన్నాయని వేద పండితులు పేర్కొన్నారు.

యాదవుల ప్రత్యేకం..

యాదవ కులస్థులు కృష్ణుడిని కులదైవంగా కొలుస్తారు. కృష్ణాష్టమి రోజున ప్రత్యేక పూజలు చేసి గ్రామాలు, పట్టణాల్లో వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కృష్ణాష్టమి రోజున ఊయలలో కృష్ణుడి ప్రతిమలను ఉంచి కన్నులపండువగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తారు. తమ చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలతో అందంగా ముస్తాబుచేస్తారు. కృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ముగింపు ఘట్టంగా నిర్వహించి సహపంక్తి భోజనాలతో వేడుకలు ముగిస్తారు. ఉట్టి కొట్టే కార్యక్రమం అందరు కలిసి పాలొనడం వారిలోని ఐక్యతను పెంచుతోంది. ఈ వేడుకల్లో యాదవులతో పాటు ఇతర కులస్థులు సైతం పాల్గొని, పండుగను ఘనంగా జరుపుకుంటారు.

ఏ వస్తువులు దానం చేయాలంటే..

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన వైదిక క్యాలెండర్ ప్రకారం శ్రావణమాసం కృష్ణపక్షంలోని అష్టమి తిథి రోజున ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ద్వారా కుటుంబంలో ఆహార సమస్యలేకుండా ఉండేందుకు ఉపయోగపడుతుంది. వెన్నదానం చేయం వలన దోషాలు తొలగిపోయి కుటుంబంలో శాంతి, సంతోషాలు నెలకొంటాయి. వస్త్రదానం చేయడం ద్వారా దుఃఖం, పేదరికం నుంచి ఉపశమనం పొందుతారు. నెమలి ఈకలు దానం చేయడం చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తయి వృత్తి, వ్యాపారంలో పురోగతి ఉంటుంది.

శ్రీకృష్ణ జన్మాష్టమి రహస్యం

భాగవతం ప్రకారం పరమ రాక్షసుడైన కంసుని చెల్లెలు దేవకి తనకి ఆమె అంటే ఎంతో ఇష్టం. తనకు వసుదేవుడితో వివాహం జరిపించి, అత్తారింటికి పంపే సమయంలో ఆకాశవాణి తన చెల్లెలు కడుపులో 8వ సంతానంగా పుట్టిన కుమారుడు కంసుడుని అంతమొందిస్తాడని చెబుతుంది. దీంతో ఆగ్రహానికి గురైన కంసుడు తన చెల్లెలు దేవకి బావ వసుదేవులను కర్మాగారంలో బంధిస్తాడు. వారికి పుట్టిన బిడ్డలని పురిట్లోనే చంపేస్తుంటాడు. ఏడుగురు చిన్నారులను కోల్పోయిన దేవకి ఎనిమిదవ గర్భం దాలుస్తుంది. ఆ బిడ్డ తనఅంతు చూస్తాడని కంసుడుకి ముందే తెలుసు. కాబట్టి కారాగారం వద్ద భద్రతను మరింత పెంచుతాడు. అయితే నెలలు నిండిన దేవకి శ్రావణమాసంలో బహుళఅష్టమి రోహిణి నక్షత్రం వేళ అర్ధరాత్రి శ్రీకృష్ణుడు జన్మించాడు. ఆ రోజును శ్రీకృష్ణాష్టమి, జన్మాష్టమి, గోకులాష్టమి, అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు.

సాంకేతిక సంబురాలకు సన్నద్ధం

» కేయూలో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ పండుగ
» ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహణ


సైన్స్ కాంగ్రెస్ ఏర్పాట్లపై సమీక్షలో పాల్గొన వీసీ ప్రతాప్‌రెడ్డి

కేయూ క్యాంపస్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సంబురాలకు కేయూ సన్నద్ధమవుతోంది. ఈనెల 19, 20, 21 తేదీల్లో మూడు రోజుల పాటు ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించనున్నారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న కీలక మార్పులపై సదస్సులో దిశానిర్దేశం చేయనున్నారు. 2018లో వరంగల్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ మొదటి సదస్సు జరిగింది. రెండో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ నిర్వహణ తాజాగా కేయూకు దక్కింది. మూడు రోజుల పాటు జరిగే సదస్సులకు ప్రఖ్యాతి గాంచిన శాస్త్రవేత్తలు హాజరు కానున్నారు. విద్యార్థులు, యువ పరిశోధకులకు సాంకేతిక రంగంలో చోటు చేసుకున్న అభివృద్ధిపై చక్కని సమాలోచనలు చేస్తారు. కేయూ, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ సంయుక్తంగా తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సంబురాలను నిర్వహిస్తోంది. ఈ దఫా 'సాధికారత కోసం వినూత్న నైపుణ్యాలు, శాస్త్ర సాంకేతికతో యువ భారతాన్ని రూపాంతరం చెందేలా తోడ్పాటును అందించడం' అనే నినాదాన్ని థీమ్‌గా తీసుకున్నారు. సైన్స్ టెక్నాలజీలో విజ్ఞాన మార్పిడి, నూతన ఆవిష్కరణలపై మూడు రోజుల పాటు మేధోమథనం చేపడుతారు. ఆగస్టు 19న కేయూ స్వర్ణోత్సవ సంబురాల్లోకి అడుగిడుతున్న శుభ సందర్భంలో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌ను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.

5 కీలక ప్లీనరీలు

తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌ను కీలకమైన 5 ప్లీనరీలను కేయూ ఆడిటోరియం వేదికగా నిర్వహిస్తారు. ప్రముఖ శాస్త్రవేత్తలు, దేశంలో పేరెన్నికగల పరిశోధన సంస్థల డైరెక్టర్లు హాజరై శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధి, భవిష్యత్ పరిశోధనలపై దిశానిర్దేశం చేస్తారు. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలర్ మాలిక్యూలర్ బయోలజీ (సీసీఎంబీ) డైరెక్టర్ డాక్టర్ కె.వినయ్ కుమార్ నందికూరి, బెంగళూరులోని ఎల్ఆర్‌డీఈ (డీఆర్‌డీఏ) డైరెక్టర్ జి.విశ్వం, ఢిల్లీ, కేరళ త్రివేంద్రంలోని డీఆర్‌డీఏ డైరెక్టర్ మార్త ఎన్‌రెడ్డి, ఎస్‌వీ చలపతి, హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ ప్రొఫెసర్ ఎన్.రఘురాం హాజరై కీలక ప్రసంగిస్తారు. వీరితో పాటు ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ ఇంజనీరింగ్, లైఫ్ సైన్సెస్, ఫార్మసీ, కెమిస్ట్రీ, జియాలజీ విభాగాల్లో నిష్ణాతులైన డాక్టర్ వాసు సింగూరి, ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్, వరంగల్ నిట్ డైరెక్టర్ విద్యాధర్ సుబుధి, డీఎన్ రామకృష్ణ, ప్రొఫెసర్ మోరె రాములు, ప్రొఫెసర్ కె.రాజిరెడ్డి, ప్రొఫెసర్ డి.సాంబరెడ్డి, ఏఆర్‌సీ రెడ్డిలు హాజరుకానున్నారు.

సీనియర్ సైంటిస్టుల అనుభవాలను పంచుకునేందుకు సైన్స్ కాంగ్రెస్‌లో ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్‌లతో పాటు జాతీయ స్థాయిలో ఖ్యాతిగాంచిన డాక్టర్ సీహెచ్. మోహన్‌రావు, డాక్టర్ వెంకటేశ్వరన్, డాక్టర్ ఈశ్వర్ ప్రసాద్‌తో ప్రత్యేక స్టూడెంట్స్ ఇంట్రాక్షన్ కార్యక్రమాన్ని రూపొందించారు. అంతరిక్ష పరిశోధనపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. కేరళ త్రివేంద్రం, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్లు సిచాయ్ మణి, డాక్టర్ కె.కిశోర్ కుమార్‌తో ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తారు. సాంకేతిక రంగంలో భాగమైన ఆర్కిటెక్చర్‌తో పాటు హెరిటేజ్ రంగాలపై వరంగల్ నిట్ రిటైర్డు ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తారు. హైదరాబాద్‌లోని ఐఐటీసీ చీఫ్ సైంటిస్టు సుంకర మనోరమ, హైదరాబాద్ ఆర్‌సీఐ డీఆర్డీవో చీఫ్ సైంటిస్టు వెంకటమణిలతో పాటు ఇతర మహిళా సైంటిస్టుల ప్రసంగిస్తారు. ఏఐ రంగంలో పేరొందిన ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ టి.కృష్ణారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ ప్రొఫెసర్ పద్మనాభన్ నాయర్‌లతో సదస్సులు నిర్వహిస్తారు. వీరితో పాటు కెమిస్ట్రీ, జియాలజీ రంగంలో ప్రఖ్యాతి గాంచిన పూణె ఎన్ఆర్‌సీ సైంటిస్టు ప్రొఫెసర్ కొతం రవీందర్, నాగపూర్‌లోని జియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ శేష సాయి, ఎన్‌జీఆర్ఎఫ్ ప్రొఫెసర్ పాండేలు హాజరుకానున్నారు.

750 రిసెర్చ్ అబ్‌స్ట్రాక్టులు.. 596 రిజిస్ట్రేషన్లు..

తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌కు 750 మంది శాస్త్ర, సాంకేతిక అంశాలపై రీసెర్చ్ అబ్‌స్ట్రాక్టులు సమర్పించారు. అలాగే 596 మంది సదస్సుకు హాజరయ్యేందుకు ఆసక్తితో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. మొత్తంగా 1346 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. వీరితో పాటు వర్సిటీ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు పాల్గొననున్నారు.

హైస్కూల్ విద్యార్థులకు అవకాశం

సాంకేతిక రంగాన్ని బలోపేతం చేసి యువతను ప్రోత్సహించేందుకు 9,10 తరగతుల స్కూల్ విద్యార్థులు, స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులకు తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌లో అవకాశం కల్పించారు. వరంగల్ నిట్ ప్రొఫెసర్లు, జన విజ్ఞాన వేదిక బాధ్యులు ప్రొఫెసర్ రామచంద్రయ్య, ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, మాజీ వీసీ ప్రొఫెసర్ ఎస్.సత్యనారాయణల నేతృత్వంలో విద్యార్థులతో శాస్త్ర సాంకేతిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తారు. దాదాపు 200 మంది విద్యార్థులకు తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. ఆగస్టు 19న మధ్యాహ్నం విద్యార్థులు, ఆగస్టు 20న ఉపాధ్యాయులు పాల్గొనేందుకు అవకాశం ఉంది. 'అభివృద్ధి నిర్మాతలు - వికసిత్ భారతం కోసం యువత శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలు' అనే అంశంపై కేయూ ప్రొఫెసర్ సదానందం పర్యవేక్షణలో 12 మంది అనుభవజ్ఞులైన పేరుగాంచిన శాస్త్రవేత్తలో ప్యానల్ డిస్కషన్ నిర్వహిస్తారు. క్యాంపస్‌లోని ఫిజిక్స్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, జువాలజీ, కామర్స్, ఫార్మసీ కళాశాలల్లోని సెమినార్ హాల్‌లలో 7 చోట్ల ఒకే దఫా టెక్నికల్ సెషన్లు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన కీలక ఏర్పాట్లను పూర్తి చేశారు.

కేయూ దిక్సూచి.. 'వివేచన'

» 2006 నుంచి ఏటేటా రెండు ఎడిషన్లు ప్రచురణ
» వర్సిటీ అభివృద్ధిపై కీలక డాక్యుమెంట్

కేయూ క్యాంపస్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కేయూ ప్రతిష్ఠకు నిలువెత్తు నిదర్శనంగా కాకతీయ వివేచన న్యూస్‌లెటర్ నిలుస్తోంది. యేటా జనవరి 26, ఆగస్టు 15న రెండు ఎడిషన్లను ప్రచురిస్తారు. వర్సిటీ అభివృద్ధి, అకడమిక్ అచీవ్‌మెంట్స్‌తో పాటు డాక్టరేట్ సాధించిన అభ్యర్థుల వివరాలను ప్రచురిస్తారు. 2006లో అప్పటి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి.గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జగన్నాథస్వామిల చొరవతో వర్సిటీ పురోభివృద్ధిపై ఏటేటా రెండు సంచికలను తీసుకురావాలనే ఆలోచన పురుడు పోసుకుంది. ఏడాదిలో రెండు విడతలుగా జనవరి, ఆగస్టు మాసంలో సాధించిన అచీవ్‌మెంట్‌పై చక్కని సమాచారాన్ని పుస్తకంగా ప్రచురిస్తున్నారు.

రెండు ఎడిషన్లు

కేయూ సమగ్ర సమాచారదర్శిని కాకతీయ వివేచన న్యూస్ లెటర్ ప్రతీ ఏడాదికి రెండు సంచికలు ప్రచురిస్తారు. జనవరి నుంచి ఆగస్టు 15 వరకు వర్సిటీలో జరిగే ప్రతీ ఈవెంట్‌తో పాటు ముఖ్యమైన సమాచారాన్ని సంక్షిప్తంగా న్యూస్‌లెటర్‌లో ప్రచురిస్తారు. అకడమిక్ ఈవెంట్లు, ఎంఓయూలు, ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్, విజిటర్స్, అదర్ ఈవెంట్స్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్, అవార్డు అండ్ అచీవ్‌మెంట్స్, స్పోర్ట్స్ అండ్ కల్చర్, ఎండోమెంట్ లెక్చర్స్, ఇంటర్నేషనల్ ఈవెంట్స్, సెమినార్స్, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులతో పాటు స్కాలర్స్, అధ్యాపకులు సాధించిన పురస్కారాలు, అవార్డులు, రివార్డులను ప్రచురిస్తారు. వీటితో పాటు పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించిన అభ్యర్థుల వివరాలు, విభాగాలు, గైడ్‌ల సమాచారాన్ని అందిస్తారు.


ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో అందుబాటులోకి..

వర్సిటీలో ఏటా రెండు సంచికలను ఆఫ్‌లైన్‌లో ప్రచురించి అన్ని విభాగాలతో పాటు కార్యాలయాలకు అందచేస్తారు. అలాగే ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచుతారు. ఎవ్వరికీ ఎప్పుడు ఏ సమాచారం కావాలన్నా నేరుగా వర్సిటీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి వారికి కావాల్సిన సంచికను అప్పటికప్పుడూ చూసుకునే సదుపాయం ఉంది.

ఎడిటోరియల్ బోర్డు ఏర్పాటు

కాకతీయ యూనివర్సిటీ న్యూస్‌లెటర్ వివేచన ప్రచురణకు ఎడిటోరియల్ బోర్డు పనిచేస్తోంది వీసీ, రిజిస్ట్రార్లతో పాటు చీఫ్ ఎడిటర్, ఎటిటర్, ఎడిటర్ కన్వీనర్‌లు సహాయంతో పుస్తకాన్ని వెలువరిస్తారు.

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

ములుగు

శుక్రవారం 15 ఆగస్టు 2025

ఒక సీసీ కెమెరా..

వంద పోలీసులతో సమానం

ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి ● భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఒక సీసీ కెమెరాల వంద మంది పోలీసులతో సమానమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో సీఐ నరేష్‌కుమార్ నేతృత్వంలో నూతనంగా 160 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలకు ఆస్కారం ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వార్డుల్లోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భూపాలపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు వివిధ వర్గాల వ్యాపారులు సహకరించడం అభినందనీయమన్నారు. మరికొంత మంది కూడా పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రజల భద్రతకు మరింత మెరుగు పడుతాయన్నారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు అత్యంత కీలకంగా పని చేస్తాయన్నారు. ఏదేని ఘటన జరిగినా సీసీ కెమెరాలు ఉంటే పోలీసులు మరింత సమర్థంగా పనిచేసే ఆస్కారం కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.



సీసీ కెమెరాల ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

అధునాతన టెక్నాలజీతో కెమెరాల ఏర్పాటు : ఎస్పీ ఖరే

అత్యంత అధునాతన టెక్నాలజీ కలిగిన కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ కిరణ్‌ఖరే వెల్లడించాడు. వివిధ వర్గాల వ్యాపారులంతా సహకరించి రూ. 14 లక్షలు సమకూర్చారని తెలిపారు. అలాగే, స్థానిక ఎమ్మెల్యే చొరువతో జెన్‌కో నిధులు రూ. 20లక్షలు కూడా మంజూరు అయ్యాయని ఆయన వివరించారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో 4 ఆటోమెటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజ్ (ఎఎంపీఆర్) ఏర్పాటు చేశామని, ఈ కెమెరాలు చీకట్లో కూడా పనిచేస్తాయన్నారు. 300 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ వాహన నంబర్‌ను క్యాచ్ చేస్తాయని పేర్కొన్నారు. తద్వారా ఏదేని సమస్య తలెత్తిన వెంటనే పరిష్కారానికి మార్గం సులభతరం అవుతుందన్నారు. భూపాలపల్లి జిల్లా ఎంట్రీ నుంచి కాళేశ్వరం వరకు అత్యంత క్లారిటీ కలిగిన కెమెరాలను అమర్చామని, మహారాష్ట్రతో పాటు ఇతర జిల్లాల్లో ఎక్కడా ఏ సంఘట జరిగినా భూపాలపల్లి జాతీయ రహదారి మీదుగా వెళ్తే వారు తప్పక సీసీ కెమెరాల్లో బంధీ అవుతారని తెలిపారు. సింగరేణి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని సింగరేణి కాలనీల్లో నూతనంగా ప్రధాప కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు ఆరంభించామ న్నారు. త్వరలోనే సింగరేణి పరిధిలోకి వచ్చే కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వివిధ వర్గాల వ్యాపారులను ఎమ్మెల్యే, ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, ఎస్సైలు సాంబమూర్తి, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు

మల్లంపల్లిలో ఘన స్వాగతం

ములుగు రూరల్, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి హరీశ్‌రావుకు ములుగులో గురువారం ఘన స్వాగతం లభించింది. నర్సంపేటలోని ప్రైవేటు ఆస్పత్రి ప్రారంభోత్సవానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో జేడీ మల్లంపల్లి వద్ద ఆయన్ను బీఆర్‌ఎస్ నేతలు కలిశారు. పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి నేతృత్వంలో పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కాసేపు హరీశ్‌రావుతో ముచ్చటించారు. ములుగు నియోజకవర్గ సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం హరీశ్ రావు మల్లంపల్లి మీదుగా పరకాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు భూక్యా జంపన్న, గోవింద్ నాయక్, సానికొమ్ము ఆదిరెడ్డి, చందా కుమారస్వామి, వేములపల్లి భిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీలు పోరిక విజయరాం నాయక్, ఈసం రామ్మూర్తి, గడ్డమీది భాస్కర్, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాధురి రామయ్య, ఇరుప విజయ శ్రీనివాస్, భిక్షపతి, కుమారస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీల వల్లే కుంగిన బ్రిడ్జి : నాగజ్యోతి

అధిక లోడుతో ఇసుక లారీలు నడుస్తున్న క్రమంలో జేడీ మల్లంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి కుంగిందని, దీనికి ప్రధాన కారణం ఇసుక దందానే అని బీఆర్‌ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి విమర్శించారు. జేడీ మల్లంపల్లి ప్రధాన రహదారిపై కుంగిన బ్రిడ్జిని కార్యకర్తలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక లారీలను నియంత్రించకపోవడతంతోనే బ్రిడ్జి కుంగిపోయిందన్నారు. అందుకు బాధ్యత వహించాల్సిన అధికారులు చేతులెత్తేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి భిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపిటీసీలు పోరిక విజయరామ్ నాయక్, ఈసం రామ్మూ, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాధురి రామయ్య, ఇరుప విజయ తదితరులు పాల్గొన్నారు.



హరీశ్‌రావుతో బీఆర్‌ఎస్ శ్రేణులు

రామప్పను సందర్శించిన అమెరికా దేశస్థుడు

వెంకటాపూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని అమెరికా దేశానికి చెందిన చాడ్విక్ కాలిన్స్ గురువారం సందర్శించారు. రామలింగేశ్వర స్వామిని దర్శించు కున్న ఆయనకు అర్చకులు ఉమా శంకర్, హరీశ్ శర్మలు ప్రత్యేక పూజ లు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజే శారు. అనంతరం ఆయన శిల్పకళా సంపదను వీక్షించారు. అక్కడి నుంచి సరస్సు వద్దకు చేరుకుని ప్రకృతి అందాలను ఆస్వాదించారు.

ఇందిరా సౌర గిరి జల వికాసంపై సమావేశం

వాజేడు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇందిరా సౌర గిరి జల వికాసంపై సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ, ఫారెస్టు, అగ్రికల్చర్, పంచాయతీరాజ్, పెసా కమిటీ సభ్యులు ఇందులో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం కింద 103 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల భూములను సర్వే చేసి పూర్తి నివేదికను ఐటీడీఏ అధికారులకు అధికారులు పంపించాల్సి ఉండగా ఈ నెల 18 నుంచి 20 వరకు సర్వేను పూర్తి చేయాలని ఎఫ్‌ఆర్‌వో, ఎంపీడీవోలు సూచించారు. ఏడ్జర్లపల్లి, బొల్లారం, మురు మూరు, మురుమూరుకాలనీ, కోయవీరాపురంలలో ఈ సర్వేను నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎఫ్‌ఆర్‌వోలు చంద్రమౌళి, బాలకృష్ణ, ఆర్‌ఐ కుమారస్వామి, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌బీవో, మొబలైజర్లు పాల్గొన్నారు.

అనుమతులు లేని కోత యంత్రాల సీజ్

కన్నాయిగూడెం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా అక్రమంగా కటె కోత మిషన్‌ను ఏటూరునాగారం ఉత్తర విభాగం రేంజ్ ఆఫీసర్ అఫ్సరున్నీసా గురువారం సీజ్ చేశారు. మండలంలోని బుట్టాయిగూడెంలో మంగపేట మండలం కమలాపురానికి చెందిన శ్రీను అనే కార్పెంటర్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కట్టె కోత మిషన్‌తో పనులు చేస్తున్నారనే ఫిర్యాదుతో వడ్రంగి సెంటర్ పై దాడులు నిర్వహించి ఆ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. దానిని ఏటూరునాగారం అటవీ శాఖ కార్యాలయానికి తరలించి శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో బీట్ ఆఫీసర్లు ప్రవీణ్, యూసుఫ్ ఖాన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'హర్‌ఘర్ తిరంగా'



లక్ష్మీదేవిపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న జవహర్‌లాల్

వెంకటాపూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్‌లాల్ ప్రారంభించగా ప్రధాన రహదారితోపాటు పలు వీధుల్లో నాయకులు జాతీయ జెండాలు చేబూని దేశభక్తి నినాదాలు చేస్తూ కొనసాగించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పరిసరాలను శుభ్రపరిచారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్, నాయకులు శీలమంతుల రవింద్రచారి, నగరపు రమేష్, కారుపోతుల యాదగిరిగౌడ్, కొత్త సురేందర్, సూర్యదేవర విశ్వనాథ్, రవిరెడ్డి, రెడ్డి శ్రీనివాస్, దేవేందర్,నాగేశ్వర్‌రావు, ధరంసింగ్, కాసర్ల సురేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

● మంగపేట (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రావుల జానకీరావు ఆధ్వర్యంలో ఘర్‌ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. స్థానిక హైస్కూల్ నుంచి తెలంగాణ తల్లి సెంటర్ వరకు విద్యార్థులు, బీజేపీ శ్రేణులతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరయ్యారు. బీజేపీ జిల్లా కన్వీనర్ జాడి వెంకట్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు లోడే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భరతపురం నరేష్, మండల మాజీ అధ్యక్షుడు యర్రంకారి వీరన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు బొల్లికొండ సాంబయ్య, నిడుదవోలు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రామగాని నరేందర్, బూర సుధాకర్, కార్యదర్శులు మీనుగు తిరుపతి, కాసర్ల మల్లారెడ్డి, రోహిత్‌కుమార్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్కోజు ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మూతి రవి పాల్గొన్నారు.

పశువులను తరలిస్తున్న వాహనాల పట్టివేత

ఏటూరునాగారం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): పశువులను అక్రమంగా తరలిస్తున్న రెండు వాహనాలను ములుగు జిల్లా ఏటూరునాగారం పోలీసులు గురువారం తెల్లవారుజామున పట్టుకున్నారు. మండల కేంద్రంలోని వై-జంక్షన్ వద్ద ఎస్సై రాజకుమార్, పీఎస్సై నరేష్ తమ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ వాహనాలు పట్టుబడ్డాయి. రెండు బొలెరో వాహనాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వరంగల్ జిల్లా కొమ్మల వైపు సుమారు 50 పశువులను అక్రమంగా తరలిస్తున్నారు. పశువుల అక్రమ రవాణాకు పాల్పడిన బండి వంశీ, ఆంబోతు విజేందర్, గుగులోతు చంద్రు, ధరంసోత్ శ్రీనుపై పోలీసులు కేసు నమోదు చేశారు. పశువులను భూపాలపల్లి జిల్లాలోని రాంపూర్ గోశాలకు తరలించారు.

గ్లోబల్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



వివిధ వేషాదారణలతో చిన్నారులు

కృష్ణకాలనీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్‌మార్క్స్‌కాలనీలో ఉన్న ది గ్లోబల్ మైండ్స్ హైస్కూల్లో శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాధారణలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యతో పాటు సర్వతోము ఖాభివృద్ధి పెంపొందించడమే ప్రధాన ధ్యేయంగా పాఠశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి వేడుకలకు సహకరిస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులకు ఆయన ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. రాజేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాగులో గల్లంతై
ఆశా వర్కర్ మృతి

వెంకటాపురం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): వాగులో గల్లంతై ఆశా కార్యకర్త మృతి చెందిన సంఘటన ములు గు జిల్లా వెంకటాపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పాత్రాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ ఇర్ప లక్ష్మి (60) కుమారుడు రమే ష్ బుధవారం ఉదయం పశువులను మేపేందుకు మొట్లగూడెం గ్రామంలోని బండలవాగు దాటుకుని అడ విలోకి వెళ్లాడు. ఈవిషయం తెలుసుకున్న లక్ష్మి అతడి వెనుక వెళ్లింది. తిరిగి గ్రామానికి చేరుకునే సమయంలో సాయంత్రం భారీ వర్షం కురవడంతో బం డలవాగు ఉధృతంగా ప్రవహించింది. ఈక్రమంలో లక్ష్మి వాగుదాటుతూ ప్రమాదవశాత్తు వరదలో కొట్టుకుపోయింది. అప్పటికే రాత్రి కావడంతో గ్రామ స్థులు, కుటుంబసభ్యులు గురువారం ఉదయం వాగులో గాలించగా మృత దేహం లభ్యమైంది. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వివరించారు.



లక్ష్మి (ఫైల్)

సమ్మక్క బ్యారేజీలోకి కొనసాగుతున్న వరద

కన్నాయిగూడెం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్క సాగర్ బ్యారేజీలోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. రెండు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలతో ఇంద్రావతి, ప్రాణహిత నదుల ద్వారా వచ్చే వరద నీటితో గోదావరి స్వల్పంగా పెరిగింది. దీంతో బ్యారేజీలోని కొన్ని గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఎగువ నుంచి 2,39,633 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో బ్యారేజీలోని 25 గేట్లను ఎత్తి 2,57,390 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. బ్యారేజీ పూర్తి స్థాయి నీటిమట్టం 6.94 టీఎమ్సీలు కాగా ప్రస్తుతం 2.923 టీఎమ్సీలు నిల్వ ఉన్నాయి. అలాగే గుట్టల గంగారం వద్ద ఉన్న జే చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో పంపింగ్‌ను గురవారం పూర్తిగా నిలిపి వేశారు. సమ్మక్క సాగర్ వద్ద 78.15 మీటర్ల నీటి మట్టం నమోదు కాగా దేవాదుల ఇన్‌టేక్వెల్ వద్ద 77.80 మీటర్ల నీటి మట్టం నమోదు అయింది.

మేడిగడ్డ బ్యారేజీలోకి 3.30 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్ రూరల్ (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో బ్యారేజీలోకి వచ్చే ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతూ వస్తోంది. గురువారం బ్యారేజీలోకి వచ్చే ఇన్‌ఫ్లో 3.30లక్షల క్యూసెక్కు లుగా నమోదు కాగా గేట్లన్ని ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద గోదావరి 4.6 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పెరిగిన గోదావరి

మహదేవపూర్, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో త్రివేణి సంగమం వద్ద గోదావరి ప్రవాహం 8.40 మీటర్ల ఎత్తుతో ప్రవహిస్తోంది. ప్రాణహిత, గోదావరి నదులకు వరద పెద్ద ఎత్తున పెరగడంతో త్రివేణి సంగమ గోదావరి పరవళ్లు తొక్కుతోంది. శుక్రవారం వరకు గోదావరి పెద్ద ఎత్తున పెరుగనుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

కృష్ణకాలనీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లాకేంద్రంలోని రాజీవ్‌నగర్‌కాలనీలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం.. పట్టణంలోని రాజీవ్‌నగర్‌కాలనీకి చెందిన మొగుళ్లపల్లి క్రాంతికుమార్ (44) రోజువారి కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ఆర్థిక అవసరాల నిమిత్తం పలువురి వద్ద అప్పు చేశాడు. దానిని తీర్చడం ఎలా అని మనోవేదన చెందేవాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయం చూసి పురుగుల మందు తాగ ఆత్మహత్య చేసుకు న్నాడు. కొద్ది సేపటికి గమనించి కుటుంబ సభ్యులు తొలుత భూపాలపల్లిలో చికిత్స చేయించి, ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం నిమిత్తం వరంగల్‌కు ఎంజీఎంకు తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలోనే క్రాంతికుమార్ మృతి చెందాడు.



క్రాంతికుమార్ (ఫైల్)

వర్షంతో కూలిన ఇల్లు

మహాముత్తారం, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని దౌతుపల్లి గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు మడప ధర్మయ్య అనే నిరుపేద ఇల్లు గురువారం ఉదయం కూలిపోయింది. ఒక వైపుకు ఒరిగిపోతున్న సమయంలో ధర్మయ్య కుటుంబం వెంటనే బయటకు పరుగులు తీయడంతో ప్రాణ నష్టం తప్పింది. తమ నిలువ నీడ లేకుండా పోయిందని, కట్టు బట్టలతో ఇంటి నుంచి బయటకు వచ్చామని బాధిత కుటుంబం అంటోంది. అధికారులు వెంటనే ఇంటిని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

భూపాలపల్లి జిల్లాలో

ఉత్తమ ఉద్యోగులు వీరే..

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా భూపాలపల్లి అంబేద్కర్ మైదానంలో శుక్రవారం జరిగే కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నారు. జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా 124 మంది ఎంపికయ్యారు. వీరికి ఉద్యోగులు ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందుకోనున్నారు.

జిల్లా అధికారులు : మయాంక్‌సింగ్ (కాటారం సబ్ కలెక్టర్), ఎన్.రవి (భూపాలపల్లి ఆర్డీవో), వాల్యానాయక్ (జిల్లా కోపరేటివ్ అధికారి), బాబూ రావు(జిల్లా ప్రణాళిక అధికారి), సతీష్ కుమార్ (జిల్లా అగ్నిమాపక అధికారి), సునీల్ (ఉద్యాన శాఖ అధికారి), సిద్ధార్థ రెడ్డి (జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్), మల్హార్‌నాయక్ (ఎస్ఈ, ఎన్‌పీడీసీ ఎల్), వీరభద్రయ్య (డీఎల్‌పీ వో), శ్రీనివా సరావు (డీపీఆర్‌వో), మహేష్ (ఈవో కాళేశ్వరం ఆలయం)

రెవెన్యూ శాఖ : హరిహరప్రసాద్ (డీటీ, కలెక్టరేట్), ప్రియాంక (జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్), సాయిశృతి (జూని యర్ అసిస్టెంట్, కలెక్టరేట్), పవన్ (అటెండర్), శ్రీనివాసులు (తహసీల్దార్, భూపాలపల్లి), సత్యనారాయణస్వామి (తహసీల్దార్, గణపురం), భాస్కర్ (డీటీ, గణపురం), శిరీషా (రికార్డ్ అసిస్టెంట్) తిలక్ (అటెండర్) శ్రీనివాస్‌రావు (సర్వేయర్), భార్మేశ్వర్‌రావు (డీఏవో, కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయం), ఉదయ్ కిరణ్ (సీనియర్ అసిస్టెంట్), గడ్డం శ్రీనివాస్ (అటెండర్)

ఎన్నికల విభాగం: నక్క తిరుపతి, గోనే శ్రీనివాస్

భూసేకరణవిభాగం : ఎం.డి షరీఫ్(డీటీ), మను సురజ్(ఆర్‌ఐ)

పోలీస్ శాఖ : నారాయణ(డీఎస్‌పీ), మల్లేష్, వెంకటేశ్వర్లు, సతీష్(సీఐ), సుధాకర్, శ్రావణ్‌కుమార్, తమాషారెడ్డి, ఎ. శ్రీనివాస్, కె.శ్రీనివాస్(ఎస్‌ఐలు), రాజేష్ (ఆర్ఎస్ఐ), జ్యోతి, రాంబాబు, నరేష్, విజయ్, వెంకన్న, సత్తయ్య, రాజ్‌కుమార్, సారయ్య, శ్రీధర్, భాస్కర్(కానిస్టేబుల్స్).

ఇంటెలిజెన్స్ శాఖ : జీతేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీకాంత్,రాజు

పౌరసరఫరాల శాఖ, సివిల్ సప్లయ్ : అజయ్ కుమార్, విజయ

సర్వేల్యాండ్ డిపార్ట్‌మెంట్ : పరమేశ్వర్

ఎక్సైజ్ శాఖ : సుమలత, సాయితేజ, విజయ్‌కుమార్, నవీన్‌కుమార్, శ్రీకాంత్

ఫైర్ డిపార్ట్‌మెంట్ : శ్రీనివాస్, ప్రశాంత్

డీఆర్డీవో : జయశ్రీ, శ్రీనివాస్‌రావు

ప్రణాళిక శాఖ : మహీన, విజయ్‌కుమార్

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ : భాస్కర్, మహేందర్, ఆంజనేయులు

ఆడిట్ శాఖ : సుమన్

డీపీఆర్వో : రంజిత్

వైద్య ఆరోగ్య శాఖ : సుమలత, సూర్యకళ,విజయ్ కుమార్

జీజీహెచ్ : డాక్టర్ రజిత,భిక్షపతి

ఆయూష్ విభాగం : గీత, సారంగపాణి

ఇరిగేషన్ శాఖ : వినోద్, చంద్రమోహన్, సారయ్య, అహ్మద్, సుశీల, వెంకటేశ్

జిల్లా పంచాయతీ శాఖ: ప్రసాద్, దేవేందర్, కర్ణాకర్, కల్పన

జిల్లా విద్యాశాఖ, ఇంటర్ విద్య : రామకృష్ణ, సుమలత, వెంకన్న, విజయదేవి

ఎన్‌పీడీసీఎల్ : శ్రీకాంత్, శశీకుమార్

జిల్లా కో ఆపరేటివ్ : మధుసూదన్

ఆర్‌అండ్‌బీ శాఖ : పవన్

బీసీ సంక్షేమ శాఖ : అనిల్ కుమార్

జిల్లా ట్రెజరీ : రాజునాయక్, శ్రీనివాస్

మునిసిపాలిటీ : మానస

లీడ్ బ్యాంక్ : ప్రవీణ్ కుమార్, వెంకటరాజ్యం

జిల్లా సంక్షేమ శాఖ : రమాదేవి, సరిత

ఉద్యాన శాఖ : సమ్మయ్య, రాములు

108 సిబ్బంది : నరేష్, మహేష్, రవి

అటవీ శాఖ : రవి, స్వాతి, సరిత, స్వాతి

కలెక్టర్ పేషీ : సంగీత్ (కలెక్టర్ సీసీ), వెంకన్న, వేణు, శివ, సోహేల్

మత్తు.. ఇక చిత్తు

జిల్లాకు ఆల్కాహాలిక్ డీఅడిక్షన్ సెంటర్ మంజూరు

స్వచ్ఛంద సంస్థలకు నిర్వహణ బాధ్యత



కృష్ణకాలనీ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మత్తుకు బానిసలవుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యసనం నుంచి విముక్తి కలిగించడానికి ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆల్కాహాలిక్ డీఅడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయా లని సంకల్పించింది. అందులో భాగంగానే భూపాలపల్లి జిల్లాలో నూ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. మద్యం మత్తులో సమాజంలో అనేక అనర్థాలు జరుగుతుండగా ఈ డీఅడిక్షన్ సెంటర్ల ద్వారా పరివర్తన తీసుకురావడానికి ప్రభుత్వం ఈమే రకు నిర్ణయించింది.

ఆల్కాహాలిక్ డీఅడిక్షన్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించనుంది. దీంతో భూపాలపల్లిలో ఏర్పాటు చేసే కేంద్రం కోసం ఏడు సంస్థలు దరఖాస్తు చేసుకు న్నాయి. కృప సొసైటీ, అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్స్, సంమ మిత్ర వలంటరీ ఆర్గనైజేషన్, శ్రీవెంకటేశ్వర ఎస్సీ, ఎస్టీ లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ, జీవనాడి ఫౌండేషన్, వెలుగు రేఖ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అర్జీలు పెట్టుకున్నాయి. గత నెల 31తో దరఖాస్తు గడువు ముగిసింది. ఏడు సొసైటీల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి.

పైరవీలు షురూ..

ఆల్కాహాలిక్ డీఅడిక్షన్ సెంటర్‌ను దక్కించుకొనేందుకు ఆయా సొసైటీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయని తెలు స్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షణలు చేస్తు న్నాయని సమాచారం. త్వరలోనే ఎంపిక జరగనున్న నేపథ్యంలో ఎవరికి వారే పైరవీలు చేసుకుంటున్నాయని తెలుస్తోంది. ఈక్రమంలో సంబంధిత శాఖ అధికారి ఒకరు ఓ ఎన్జీవో వైపు మొగ్గు చూపుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి. నియమని బంధనలను పక్కకు పెట్టి ఆ సంస్థకే డీఅడిక్షన్ సెంటర్ దక్కేలా ప్రయత్నాలు చేస్తున్నట్టు వినికిడి. అయితే.. ఈ ఎంపిక కలెక్టర్ నేతృత్వంలో జరగనుండగా పారదర్శకత పాటిస్తారనే ఆశాభావం మిగతా సంస్థల ప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారు.